నగరంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొల్లూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లిలో..

ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 16 : జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. మహిళలు సోమవారం బతుకమ్మలను అందంగా పేర్చి, ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి ఉత్సాహంగా ఆడి పాడారు. అనంతరం సమీప చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బోధన్ పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద బతుకమ్మ సంరాలు నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ సతీమణి, ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. చందూర్ మండలకేంద్రంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కోటగిరి మండలంలోని కొల్లూర్, సుంకిని, కొడిచెర్లతోపాటు పలు గ్రామాల్లో ఆడపడుచులు బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లిలో సర్పంచ్ వేముల పుష్పతోపాటు మహిళలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. వర్ని మండలంలోని

సాలూరా మండలంలోని హున్సాలో బతుకమ్మలతో మహిళలు

వడ్డేపల్లి, శ్రీనివాసకాలనీ, జాకోరాలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. జాకోరాలో సద్దుల బతుకమ్మను ఘనంగానిర్వహించారు. నగరంలోని ఎస్సెస్సార్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల అధినేత మారయ్య గౌడ్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబురాలు న్విహించారు. సాలూరా మండలంలోని హున్సా, బోధన్ మండలం పెగడాపలిలో బతుకమ్మ సంబురాలను ఘనంగా

జిల్లా కేంద్రంలోని ఎస్సెస్సార్ కళాశాలలో ..

నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ కె.శమంతారెడ్డి విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. బాల్కొండ మండలకేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్, సూపర్‌వైజర్ రాజేందర్ పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలో మహిళలు బతుకమ్మలు ఆడారు.

నవీపేటలో..

మాక్లూర్ మండలం విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో..

చందూర్‌లో బతుకమ్మలతో మహిళలు, యువతులు

బాల్కొండ కృష్ణవేణి హైస్కూల్‌లో..

పలువురి బైండోవర్

రెంజల్, అక్టోబర్ 16: మండలంలో వివిధ కేసుల్లో నేర చరిత్ర కలిగిన పలువురిని సోమవారం తహసీల్దార్ రాంచందర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ఉదయ్‌కుమార్ తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యగా 16 మందిని బైండోవర్ చేశామని ఎస్సై అన్నారు.

PUBLIC NOTICE

General Public/Banks/Financial Institutions, are hereby informed that Sri. Marampally Sayanna S/o. Marampally Chinna Sayanna, applicant herein, have approached My client i.e Sate Bank of India, RASMECCC, Nizamabad, for Sanction of Loan, offering below mentioned schedule of property as collateral security, which is purchased through Regd. Sale Deed No.6427 of 2023, obtained necessary documents in originals.

Further represented by My client that the applicant Sri. Marampally Sayanna, has lost link original Regd. Sale Deed No. 5246 of 1986,while taking Xerox at Vinayaknagar, Nizamabad, on that lodged police complaint at P.S, IV-Town, Nizamabad, issued certificate on 05.10.2023, stating that the original link document stated above is not traced out, while obtaining the loan intend to offer the certified copy of the same in the place of original as stated above along with other documents to the State Bank of India, RASMECCC, Nizamabad.

Therefore, call upon general public/financial institutions in particulars are hereby having any objections or having any charge or claim over the said property, they may be approach with relevant evidence/documents to the undersigned within 7 days of this publication, if any objections raised thereafter will not entertained and My client will proceed with proposed housing loan by creating charge over the below mentioned property.

SCHEDULE OF PROPERTY :

All that the Open Plot No.54, Ext.201.66 Sq.yds, lies in Sy.No.24/A,B, 25/A,B,C, 26, 30 & 31/A,B,C, vide L.P No. 9/1986, situated at Vidyanagar Colony, Mubarak nagar (Vill),Nizamabad (Mdl & Dist).

As Bounded by: North : Plot.No.65, **South :** 25'.0" Wide Road, **East:** 25'.0" Wide Road, & **West:** Plot.No.55.

Sd/- E.JAYASIMHA, Advocate
Vinayaknagar, Nizamabad.Cell:9490242033.

అమరవీరుల కుటుంబాలకు పరామర్శ

అమరవీరుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 16 : అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని పోలీస్ అమరవీరుల కుటుంబాలను పోలీసు అధికారులు సోమవారం పరామర్శించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాలు, నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ సూచనల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు వారు తెలిపారు. బాధిత కుటుంబసభ్యులను అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఎస్.జయరాం, పోలీస్ సిబ్బంది కలిసి అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి బాగోగులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం కావాల్సినా, ఇతర ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని బాధిత కుటుంబాలకు సూచించారు. కార్యక్రమంలో నిజామాబాద్ నగర సీఐ నరహరి, ఎస్ఐబీ ఇన్‌స్పెక్టర్ ధన్వంతర్ రావు, ఫోర్త్ టౌన్ ఏఎస్సై రాఘవేందర్, పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షుడు షకీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ కల్లు దుకాణాలు, మద్యం విక్రయ కేంద్రాలు తొలగించాలి'

శక్కర్‌నగర్, అక్టోబర్16: బోధన్ పట్టణ శివారులోని ప్రధాన రహదారి పక్క, జనావాసాల మధ్యలో ఏర్పాటు చేసిన అక్రమ మద్యం కేంద్రాలు, కల్లు దుకాణాలు వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ నాయకులు ఆర్డీవో రాజా గౌడ్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆ పార్టీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా కల్లు దుకాణాలతోపాటు, ఇటీవలే బోధన్ పట్టణంలోని 10వ వార్డులో జనావాసాల మధ్య అక్రమంగా మద్యం విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. ఆబ్కారీశాఖ సీఐకి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆర్డీవో దృష్టికి తెచ్చారు. నాయకులు సురేశ్, వినోద్, భూమన్న, దేవదాసు, షేక్ నజీర్ ఉన్నారు.

ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

బోధన్, అక్టోబర్ 16: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ సూచించారు. సోమవారం ఆయన ఎన్నికల కమిషన్ చేసిన ఆదేశాలను విలేకరులకు వివరించారు. బోధన్ మున్సిపల్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులు 24/7 ఫ్లయింగ్ స్క్వాడ్ విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా రూ.50వేల లోపు డబ్బులు తరలించేందుకు అవకాశం ఉందని, ఎక్కువగా ఉంటే సీజ్ చేస్తారని అన్నారు. బోధన్ పట్టణంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ప్రైవేట్ స్థలాల్లో పార్టీలకు చెందిన అభ్యర్థులకు చెందిన పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇటువంటి వారు కొంత సంయమనం పాటించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల వచ్చిన వెంటనే అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

జిల్లా దవాఖానకు వచ్చిన మహిళ అదృశ్యం

మల్లవ్వ(ఫైల్)

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 16 : జిల్లా ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ అదృశ్యమైంది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం గండి మాసాన్‌పల్లికి చెందిన లచ్చి ప్రేమయ్య – కరుణవ్వ (మల్లవ్వ) దంపతులు నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు వచ్చారు. వారం రోజుల క్రితం తమ కూతురు అనారోగ్యంతో ఉండడంతో దవాఖానలో చేర్పించారు. తన కూతురు వద్ద ఉన్న మల్లవ్వ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో బయటికి వెళ్లి తిరిగి రాలేదు. తన భార్య ఆచూకీ లభించడం లేదని భర్త లచ్చి ప్రేమయ్య పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఫొటో ఆధారంగా మహిళ ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో–87126 59837, పోలీస్‌స్టేషన్–08462 220150 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.